# మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

## బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం, వంట నూనె అందజేత



**రాయపర్తి,22జనవరి, తరంగాలు** :మృతురాలి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించారు.రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకురాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఏర్పుల వెంకటయ్య సతీమణి ఏర్పుల ఎల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం మరణించగా, వారి సంవత్సరీకం సందర్బంగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఫౌండేషన్ ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మి యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి,అశ్రఫ్ పాషా,చిర్ర దర్గయ్య, గాడిపెల్లి రాములు,సంకినేని ఎల్లస్వామి,గాడిపెల్లి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**రాయపర్తి,22జనవరి,తరంగాలు :**
ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు.బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రైమరీ స్కూల్ లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.ఈ ఆటల పోటీలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు బిల్లా వెంకట్ రెడ్డి,పట్టపురం బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

